నిజామాబాద్ | కామారెడ్డి వార్త



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:**



ఆర్మూర్ మండలం కొమాన్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి సహకారంతో కోమన్ పల్లి గ్రామంలో సీఎం సహాయనిది నుండి రెండు చెక్కులను లబ్ధిదారులు అయినటువంటి బండి గంగారం తండ్రి మూతెన్నాకి 60,000 రూపాయలు ,సుంకరి జనార్ధన్ తండ్రి గంగా మల్కన్న 5500 రూపాయల ,చెక్కులను సర్పంచ్ నీరడీ రాజేశ్వర్ అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్, వార్డ్ మెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:**



ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్‌లో సోమవారం సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. పరిధిలోని పెర్కిట్ గ్రామంలో పెర్కిట్ మున్నూరుకాపు సంఘంలో 2023 నూతన కార్యవర్గం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా బాశెట్టి చిన్నా రాజన్న, కోశాధికారిగా (క్యాషర్) జక్క రమణయ్య, అలాగే గ్రామంలో పెర్కిట్ గ్రామాభివృద్ధి కమిటీకి సొన్న నాగరాజు, నీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ సంధర్బంగా మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం యొక్క అభివృద్ధికి తమ వంతుకృషిచేస్తామని,అలాగే సంఘంలో ఎటువంటి సమస్యలకైనా సభ్యుల సహకారంతోముందుంటామని తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధి కమిటీకి ఎంపికైన సొన్న నాగరాజు కమిటీ పర్యవేక్షణ తో గ్రామ అభివృద్దే తన ధ్యేయమని దానికోసం 2023 లో కమిటీతో కలిసి పెర్కిట్ అభివృద్ధిలో పాలుపంచుకుంటానని తెలిపారు.

## సిద్దులగుట్ట ఆలయానికి 100 ప్లేట్లు వితరణ

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



సిద్ధుల గుట్ట ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ పియుసి చైర్మన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం చేపట్టుతున్న అన్నదాన కార్యక్రమాము, శివాలయములో ఆరతి రామాలయంలో ఆరతి అలాగే స్వామీ వారి పల్లకి సేవ కార్యక్రమము చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెర్కిట్ కు చెందిన నడ్కుడ నాగరాజు సిద్దుల గుట్ట ఆలయానికి 100 ప్లేట్లు వితరణ ఆలయ చైర్మన్ ఏనుగు చంద్రశేఖర్ రెడ్డి కి అందించడం జరిగింది. అనంతరం నడ్కుడ నాగరాజు మాట్లాడుతూ ఈ పుణ్య కార్యక్రమంలో ఈ విధంగా పాల్గొని ప్లేట్లు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ నాయకులు పూజ నరేందర్, కౌన్సిలర్ రమేష్, సుంకరి రవి ,పోలా సుధాకర్ పాల్గొనడం జరిగింది.

## బోరు మోటార్ ప్రారంభించిన పట్టణ సర్పంచ్

**భిక్కనూరు, ప్రభాతవార్త:**



పట్టణ కేంద్రంలో రెండు లక్షల ఎంపిటిసి నిధులతో తవ్వించిన బోరుకు మంగళవారం మోటారు బిగించి పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఎంపీటీసీ బండి కళావతి రాములు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో పట్టణంలో తాగు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు చేపట్టిన ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడ నరేష్,వార్డు సభ్యులు గంగల సిద్ధమ్మ ,యాదగిరి,నీల శ్యామల భూమయ్య, అంజనేయులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఘన నివాళి

**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 3**



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బలమైన స్త్రీవాది, మహిళలకు వారి హక్కులు, గౌరవం, సామాజిక సమస్యల గురించి అవగాహన కల్పించడానికి మహిళా సేవా మండల్‌ను ప్రారంభించిన శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన వారి యొక్క బృందం కామారెడ్డి పురపాలక సంఘం ఎదురుగా ఉన్న శ్రీమతి సావిత్రిబాయి పూలే విగ్రహమునకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించరు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి సాయిలు. సహాధ్యక్షులు ఎం నాగరాజు. కోశాధికారి ఎం దేవరాజు. ఉపాధ్యక్షులు ఎం చక్రధర్, యు సాయిలు, ఎం సి పోచయ్య, బి లక్ష్మణ్.. ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్.. కామారెడ్డి అర్బన్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, వెంకటేశం, కె శివకుమార్ తోపాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కల్యాణ మండపం నిర్మాణ పనులు పరిశీలన

**నందిపేట ప్రభాతవార్త:**



నందిపేట మండల కేంద్రంలో పలుగుట్ట దగ్గర నిర్మిస్తున్న మున్నూరు కాపు కళ్యాణమండపం పనులను పర్యవేక్షించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల సాగర్ ఈ పనుల్లో ఒక భాగంగా మాచర్ల సాగర్ మాట్లాడుతూ ఆర్మూర్ అభివృద్ధి ప్రదాత జీవన్ రెడ్డి అన్నదండలతో మున్నూరు కాపు కళ్యాణ మండపం ఎక్కడా లేని విధంగా సుమారు మూడు కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని త్వరలోనే కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి యుద్ధ ప్రతిపాదికన పనులు జరుగుతున్నాయని ఫ్లోరింగ్ పనులు పూర్తి చేయడం జరిగింది. ప్రికాస్ట్ లెఫ్ట్ సైడ్ పూర్తి చేయడం జరిగింది. ఎలక్ట్రిక్ వైరింగ్ పూర్తి చేయడం జరిగింది. కెనాల్ సెంట్రింగ్ లైనింగ్ పనులు కొనసాగుతున్నాయి, ప్రహరీ గోడ పనులు కొనసాగుతున్నాయి, వాటర్ ట్యాంక్ పనులు కొనసాగుతున్నాయి, డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి, టాయిలెట్స్ స్లాబ్ పనులు కొనసాగుతున్నాయి, గార్డెన్ పనులు కొనసాగుతున్నాయి తెలిపారు ఈ కార్యక్రమంలో గాండ్ల సంతోష్, వెల్మల్ రాము కస్ప గంగాధర్ పోతన్న తదితరులు తన వెంట ఉండడం జరిగింది.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ ఎమ్మెల్యే పి యు సి చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి సహకారంతో కొనసాగుతున్న ఆర్మూర్ టు నందిపేట్ ఆర్ అండ్ బి రోడ్డు పనులను పర్యవేక్షించిన జడ్పిటిసి ఎర్రం యమున ముత్యం ఉప సర్పంచ్ కొత్తూరు భరత్ లు ఈ సందర్భంగా జెడ్పిటిసి ఎర్రం యమునా ముత్యం మాట్లాడుతూ ఆర్మూర్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఎన్నో ఏళ్ల కలలు నెరవేరుస్తూ రాష్ట్రంలోని ఆర్మూర్ నీ ముందంజలో ఉంచుతూ అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అని జీవన్ రెడ్డి సహకారంతో ఆర్మూర్ టు నందిపేట్ ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏ ఈ రఘు దొడ్డికింది భోజన్న తదితరులు. పాల్గొన్నారు.



# సాక్షిగా ఇసుక.. అధికారులకు.. దందా.. చందా..

◆ ఆగని అక్రమ ఇసుక మాఫియా ◆ ప్రాణాలు పోతున్న పట్టించుకోని బడాబాబులు ◆ ఇసుక దొంగలు తిరిగే సమయంలో గాఢ నిద్రలో అధికార యంత్రాంగం ◆ వేగంగా వెళ్లాలని ట్రాక్టర్లకు బదులుగా బొలెరో దయ్యాలు ◆ పగలంతా నిద్ర రాత్రంతా జాగరణ ◆ కొనసాగుతున్న "మామూళ్ళ"పర్వం







**బిచ్కుంద ప్రభాతవార్త**

అక్రమ ఇసుక లోడుతో వస్తున్నా బొలెరో వాహనం ఢీకొట్టి అమాయక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం హాస్గుల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం కుర్ల వాగు నుండి రాత్రి పగలు అని తేడా లేకుండా జేసీబీతో తవ్వి దర్జాగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని అయినా అధికారులు చూసిచూ డనట్టు వది లేస్తున్నారని ఈ అక్రమాలను పట్టించుకొనే నాథుడే కరువ య్యాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి క్వారీలను నిలిపివేసినప్పటికి రైతులకు ఇబ్బంది కలిగిందని కొంతమంది ఇసుక క్వారీలను మళ్ళీ తెరిపించారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటాం.. ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం మాములయిపోయిందని అటువంటి ఆదేశాలు ఇప్పుడు చెవిటోడి ముందు శంఖం ఊదినట్టుగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరిగిన తరవాత అధికారులు వచ్చి తూతు మంత్రంగా వచ్చి తనిఖీలు నిర్వహించడంమామూలేనని తెలిపారు.

నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా రెవిన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామ స్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కుర్ల గ్రామం నుండి పరిమితికి మించిన ఇసుక లోడ్ తో వస్తున్నా బొలెరో వాహనం మితిమీరిన వేగంతో వస్తు హాస్గుల్ గ్రామంలో ఆటో ఎక్కుతున్న యువకుడు అఫ్రోజ్ (తండ్రి ఈసాక్ )(24) ఢీకొట్టడంతో యువకుడు రెండు మీటర్ ల అవతలికి ఎగిరిపడ్డాడు, అయినప్పటికీ ఇసుక వాహనం ఆపకుండా మరింత వేగం పెంచి పారిపోవడానికి యత్నించగా కోపోద్రిక్తులైన గ్రామస్థులు బొలెరో వాహనాన్ని పట్టుకొని టైర్లలో గాలి తీసివేయడం జరిగింది. ఈ సంఘటనతో ఒక్కసారిగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వచ్చిన తహసీల్దార్ ను గ్రామస్థులు నిలదీశారు. పరిమితికి మించి, అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుంటే పట్టించుకోవటం లేదని ఆగ్రహించారు. విషయం తెలుసుకొని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్థులతో మాట్లాడి ఇకమీద అక్రమంగా ఇసుక తరలించిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదుచేసి అరెస్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు భాజపా జిల్లా అధ్యక్షురాలు అరుణతారా బాధితులను పరామర్శించారు. ఇసుక మాఫియాతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని, ఇసుక మాఫియాకు ఒకవైపు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉంటే.. మరోవైపు సంబంధిత అధికారులు సపోర్ట్ ఉందని ఆరోపించారు. పూర్తి సమాచారం ఉన్నప్పటికి.. ఇసుక మాఫియాను అడ్డుకునేందుకు అధికారులు జంకుతున్నారని, ఇసుక అక్రమ రవాణా వ్యాపారం 3 ట్రాక్టర్లు.. 6 బొలెరోలు అన్నట్టు ఇసుక మాఫియా సాగుతోందని అన్నారు . కండ్ల ముందే దందా సాగుతున్నా అధికారులు పట్టి పట్టనట్టు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. అను మతులు లేకుండా ఇసుక మాఫియా చేస్తున్న వ్యక్తులపై కేసు లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పట్టా చేయ్యడానికి పైసలు కావాలంటున్నారు

**ప్రభాతవార్త బాల్కొండ**

ఎర్గట్ల మండలంలోని గుమ్మిర్యాల గ్రామానికి చెందిన గంగమల్లు అనే మహిళ రైతు, మా నాన్న (చనిపోయాడు) పేరు మీద ఉన్న భూమి నా పేరు మీదికి పట్టా చేయాలని రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకొగా, ఆర్ ఐ సదానంద్ లంచం అడిగినట్లు అందులో కూడా కొంత చెల్లించానని, పట్టా చేస్తానని కాలయాపన చేస్తూ ఇప్పటివరకు చేయలేదని దయ చేసి నాకు న్యాయం జరిగేలా చూడాలని బాధిత మహిళా రైతు మీడియాకు తెలిపింది. ఈ విషయమై తాహసిల్దార్ ను వివరణ కోరెందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేరు. ఎమ్మార్వై సదానంద్ ను అడగగా, గంగమల్లు నాన్న పేరు మీద ఉన్న ఆస్తి ముగ్గురు కూతుళ్లకు చెందుతుందని, మిగతా ఇద్దరినీ తోలుకోచ్చి స్లాట్ బుక్ చేసుకుని వస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని రెండు సంవత్సరాల నుండి చెబు తున్నమని, ఈ పట్టా విషయమై ప్రజా వాణిలో ఫిర్యాదు చేశా రని ఎమ్మార్వై సదానంద్ తెలిపారు.



## గణేష్ గుప్త స్మారక క్రికెట్ టోర్నమెంట్

**బిచ్కుంద ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పరిధిలో గణేష్ గుప్తా స్మారక క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్టు వారి కుమారుడు గణేష్ గుప్తా తెలియజేశారు. ఈ టోర్నమెంట్లో కేవలం జుక్కల్ నియోజకవర్గంకు చెందిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని కోరారు. టోర్నమెంట్ను ఆదివారం రోజున ప్రారంభించనున్నామన్నారు. .శనివారం రోజున తీసే డ్రా కార్యక్రమానికి ఆసక్తి కలిగిన జట్టులు హాజరు కావాలని సూచించారు

# పారదర్శకంగా ఓటర్ల తుది జాబితా

### ఓటరు జాబితా పరిశీలకులు బి.మహేష్ దత్ ఎక్కా

**ప్రభాతవార్త – నిజామాబాద్ కలెక్టరేట్**

ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా తుది ఓటర్ల జాబితా రూపకల్పన జరగాలని ఓటరు జాబితా పరిశీలకులు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ అదనపు డైరెక్టర్ జనరల్ బి.మహేష్ దత్ ఎక్కా సూచించారు. మంగళవారం ఆయన కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆయా శాసన సభ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిశీలన తీరుతెన్నుల గురించి కలెక్టర్ సి.నారాయణరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా మాట్లాడుతూ, ఈ నెల 05 వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రదర్శించాల్సి ఉందని, ఎలాంటి లోటుపాట్లు, తప్పులు లేకుండా తుది జాబితాను క్షుణ్ణంగా పరిశీలన చేసుకుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఈ ఆర్ ఓలు, ఏఈఆర్ఓలు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ, పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన జరిగేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. బీ.ఎల్.ఓ లు, సూపర్వైజర్ ల క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను ఎన్నికల, సహాయ ఎన్నికల అధికారులు సైతం ర్యాండమ్ గా చెక్ చేసుకోవాలని అన్నారు. ఓటర్ల తుది జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించడంతో పాటు పోలింగ్ స్టేషన్ వారీగా, ఈ ఆర్ ఓ, డీ ఆర్ ఓ స్థాయిలలో ప్రదర్శించాలని, సంబంధిత వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారి నుండి వచ్చిన దరఖాస్తుల వివరాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని, నిర్ణీత వయస్సు నిండిన మీదట వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చాలని సూచించారు. ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఓటరు జాబితాలో డూప్లికేషన్ లకు తావు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే 83 % ఆధార్ సీడింగ్ జరిగిందని, 90 % పైచిలుకు అనుసంధానం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు, సూచనలకు అనుగుణంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్నిపూర్తి స్థాయిలో పక్కాగా నిర్వహించామని, ఈ నెల 05 న తుది జాబితాను ప్రదర్శించేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 25 న 73 వేల మందికి ఓటరు కార్డులు అందించేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇతర ప్రాంతానికి వలస వెళ్లిన ఓటర్లకు సంబంధించి కొత్త ప్రదేశంలోని ఏదైనా పోలింగ్ బూత్ లో వారు తమ పేరును నమోదు చేసుకున్నారా, లేదా అన్నది స్పష్టంగా నిర్ధారణ చేసుకున్న తరువాతే జాబితా నుండి పేరును తొలగించామని అన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాకు చెందిన సుమారు 65 వేల పైచిలుకు మంది వివిధ పనుల నిమిత్తం విదేశాలకు వలస వెళ్లిన దృష్ట్యా, జనాభా నిష్పత్తితో పోలిస్తే ఓటరు జాబితాలో మహిళా ఓటర్ల సంఖ్య ఒకింత ఎక్కువగా ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా వెల్లడైందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.చంద్రశేఖర్, చిత్రామిశ్రా, డీఆర్డీఓ చందర్, జెడ్పి సీఈఓ గోవింద్, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, అధికారులు సంతోష్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

**ఆర్మూర్ రూరల్, ప్రభాత వార్త:**
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 191 వ జయంతిని "జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం" గా నిర్వహించుకుంటూ ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా బిజెపి ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్, ఓబీసీ మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు బాసెట్టి రాజ్ కుమార్ మాట్లా డుతూ సావిత్రిబాయి పూలే యొక్క పూర్వీకులు నిజామాబాద్ జిల్లా బోధన్ లోనే నివసించేవారని. వీటి కుటుంబం కాలక్రమేన బోధన్ నుండి మహారాష్ట్రలోని పూణే కు వలస వెళ్లిన తర్వాత అక్కడే సావిత్రిబాయి పూలే జన్మించిందని. అప్పటి కాలంలో తురస్కులు ఈ దేశాన్ని పరిపాలిస్తుండేవారని. అప్పటి కాలంలో బ్రాహ్మణులు విద్యను జాతి, లింగ భేదాభిప్రాయాలు లేకుండా నేర్పించేవారని. వీరు ప్రతి ఒక్కరికి విద్యను అందించే ప్రయత్నం చేసేవారని. కానీ తురస్కులు చదువు నేర్చు కోవడానికి పాఠశాలలకు వెళ్లే యవ్వన వతులైనటువంటి అమ్మాయిలను ఎత్తుకొని వెళ్లి బలత్కారం చేయడం కారణంగా తమ ఆడపిల్లలతో పాటు ఎవరి ఆడపిల్లలు కూడా చదువ కూడదని చెప్పడం జరిగింది. కానీ కాలక్రమమైన అదే అల వాటుగా మారడంతో సావిత్రిబాయి పూలే కూడా




చదవలేకపోయింది. సావిత్రిబాయి పూలే జీవితంలో జీవిత భాగస్వామిగా జ్యోతిరావు పూలే రావడంతో మహిళలు చదవడం ఈ దేశానికి ఎంతో అవసరమని. జ్యోతిరావు పూలే ముందుగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పి ఆమెను విద్యావంతురాలిగా తీర్చిదిద్దడమైనది. సావిత్రి బాయి పూలే అమ్మాయిలు చదువుకోవాలని, వాళ్లకు చదువు కోసం పాఠశాల ప్రారంభించిన రోజులలో ఎన్నో అవ మానాలకు, దాడులకు గురి అయినప్పటికిని మహిళల చదువు ఎంతో ఆవస్యకమని చాటి చెప్పి, ఎదిరించి నిలిచి ఎందరో మహిళలను విద్యావంతులను చేయడమే కాకుండా అప్పటి కాలంలోనే 52 పాఠశాలలను ప్రారంభించడం సావిత్రిబాయి పూలే యొక్క గొప్పదనమని. ఇలాంటి ఉన్నతమైనటువంటి సావిత్రిబాయి పూలే విగ్రహం ట్యాంక్ బండ్‌పై ఉండకపోవడం, పాఠ్యపుస్తకాలలో సైతం ఉండకపోవడం సరైంది కాదని. సావిత్రిబాయి పూలే చరిత్ర తెలుసుకునే అవసరం ప్రతి ఒక్కరికి ఉందని. ప్రధానంగా ప్రతి మహిళకు అవసరమని. సావి త్రిబాయి పూలే స్ఫూర్తితోనే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభు త్వం "భేటీ బచావో– బేటి పడావో" అని, అమ్మాయిల ప్రయో జనం కోసం "సుకన్య సమృద్ధి యోజన" లాంటి ఎన్నో పథ కాలను ప్రారంభించడం జరిగిందని. ఎన్నో రంగాలలో మహి ళలు తమ కాళ్లపై తాము నిలవడమే కాకుండా ఎందరికో ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి తీసుకురావడంలో మోడీ యొక్క ప్రాధాన్యత ఉందని. ప్రతి మహిళ సావిత్రిబాయి పూలేను ఆద ర్శంగా తీసుకొని ఉన్నత రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా తెలియ జేయడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు, బిజెపి సీనియర్ నాయకులు బొట్ల విజయ్, ద్యాగ ఉదయ్, మీసాల రాజేశ్వర్, కవితా పోశెట్టి, పల్లె శ్రీనివాస్, బిజె పి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు భూసం ప్రతాప్, దోండి ప్రకాష్, బిజేవైఎం ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశా ంత్, ప్రధాన కార్యదర్శి పసుపుల సాయికుమార్, ఉపాధ్యక్షులు పెరంబదూర్ వాసు, కార్యదర్శి రెడ్డబోయిన మూర్తి, దళిత మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యా హ్నం బిక్కనూర్ అక్కన్నపేట్ రైల్వే స్టేషన్లో మధ్య చోటు చేసుకుంది. రైల్వే ఎస్సై తావు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నడుస్తున్న రైలు నుండి ప్రమాదవశాత్తు గుర్తు తెలియని 45 సంవత్సరాల వ్యక్తి జారీ పక్కనే ఉన్న కంకర పై పడడంతో



అక్కడికక్కడే మృతి చెందినట్లు రైల్వే ఎస్సై తావు నాయక్ తెలిపారు. సంబంధిత వ్యక్తులు ఎవరైనా ఉంటే స్థానిక రైల్వే పోలీస్ లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మండలంలోని అంతంపల్లి సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి సూచించారు. గత నెల 31వ తేదీన ఆల్ ఇండియా రేడియో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేసిన గ్రామానికి చెందిన వలకొండ మల్లారెడ్డి దంపతులను మంగళవారం గ్రామంలోని వలకొండ రెడ్డి సంఘం అధ్వర్యంలో



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజుల సంజీవరెడ్డి, గ్రామ రైతు బంధు కన్వీనర్ గంగారెడ్డి, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తొలితరం మహిళల అభ్యున్నతికి పునాదివేసిన మానవతావాది సావిత్రిబాయి పూలే



**సిరికొండ, ప్రభాతవార్త**
తొలి తరం మహిళ, చైతన్య కిరీటం కులతత్వం అస్పృశ్యత పైన,స్త్రీల అభ్యున్నతికి తోడుపడి, మహిళల హక్కుల పరిరక్షణ కోసం సామాజిక బాధ్యతగా భావించి ప్రాణత్యాగానికి సిద్ధపడిన ఉద్యమకారిని, సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతాదేవి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తూంపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సైరా సత్యం ఆమె చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా ఆధ్వర్యంలో అరుణోదయ సుబ్బారావు సంతాప సభ పోస్టర్ల ఆవిష్కరణ

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:**
అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సుబ్బారావు అన్నకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాప సభ పోస్టర్లను ఆర్మూర్ లోని కుమార్ నారాయణ భవన్ లో పి డి ఎస్ యు, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు, అరుణోదయ సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజపంథా జిల్లా నాయకులు బి,దేవరం, అరుణోదయ నాయకులు అనిల్ కుమార్, లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలం నుండి కమ్యూనిస్టు ఉద్య మానికి, విప్లవోద్యమానికి నిలువుగా ఉన్న ఖమ్మం జిల్లా తిరుమల పాలెం, మండలం కి చెందిన సుబ్బారావు గారు, పేద దళిత కుటుంబంలో పుట్టి, జమాడిక వాయిద్యం, తో వ్యవసాయ కూలి పనులకు వెళ్తూ, ఉద్యమానికి ప్రభావితుడై సామాజిక జ్ఞానం ఆలోచనకు గుర్రై, ప్రజా రంగానికి పని చేస్తానని ,గోదావరిలోయ పోరాటం లో బూటక ఎన్కౌంటర్ లో అమరుడైన కామ్రేడ్ ఏపూరి గంగయ్య, సంతాప సభలో 1970లో మొదటి పాటగా పాడి, ఆ తర్వాత నాలుగు దశాబ్దాలుగా సాంస్కృతిక సైనికుడిగా పని చేశాడు, అమరుడు




సుబ్బారావు పాణిగ్రాహి స్ఫూర్తితో తన పేరుని సుబ్బారావు గారు మార్చుకున్నాడు. అరుణోదయ సాంస్కృతిక సమైక్యలో ప్రధానంగా పనిచేస్తూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ పోరు బాటలో నడిచాడు, కళాకారుడిగా, రచయితగా, ఎదిగి భూ పోరాటాలు రైతాంగ పోరాటాలు, విద్యార్థి పోరాటాలు, యువజన పోరాటాలు, మహిళ పోరాటాల్లో, తన పాటని తన కలాన్ని ,గలాన్ని, విప్పాడు. అలాంటి అమరుడు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం చాలా బాధా కరం. గొప్ప నాయకుడిని కోల్పోయామని వారు అన్నారు. వారు అస యాలను మనమందరం నెర వేర్చాలని ,అన్న దారిలో కలిసి కట్టుగా రావాలని, ప్రజా కళలు వర్ధిల్లాలని, ఈ సమాజంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు చేస్తున్న దౌర్జన్యాలను ఎత్తిచూపాలని కోరుతూ, కామ్రేడ్ సుబ్బారావు అన్నగారి సంతాప సభలను జయప్రదం చేద్దామని, ప్రజా కళలను వర్ధిల్లేటట్టుగా కలిసికట్టుగా పని చేద్దామని, వారు అన్నారు అదే సందర్భంగా ఈనెల 5 తేదీన ఆర్మూర్ లోని కుమార్ నారాయణ భవన్ లో కామ్రేడ్ సుబ్బారావు గారి సంతాప సభ నిర్వహిస్తున్నమని. విద్యార్థులు, మేధావులు, గాయకులు ,కళాకారులు, హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు కిషన్, పి డి ఎస్ యు డివి జన్ అధ్యక్షులు నరేందర్, పి ఓ డబ్ల్యు నాయకులు పద్మక్క. నాయకులు నిఖిల్, వంశీ, మనోజ్, వినోద్, పాల్గొన్నారు.

## తుంపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**సిరికొండ,ప్రభాతవార్త 3**
మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన 2010– 11 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన తూంపల్లి గ్రామపంచాయతీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారని, ఇట్టి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. జిల్లా కేంద్రానికి చెందిన ప్రతిభా హాస్పిటల్ వైద్య బృందం ఉదయం పది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారని, ఇందులో ఈసీజీ,బీపీ షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని వారు తెలిపారు. అదేవిధంగా రక్తదాన శిబిరం కూడా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్పల్లి సీఐ బాణావత్ సైదా,స్థానిక ఎస్సై నర్సింలు హాజరవుతారని వారు తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్ మహేష్ ప్రశాంత్ వినోద్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టు సాధించేలా.. తొలి మెట్టు

**నస్రుల్లాబాద్ జనవరి 3 (ప్రభాతవార్త)**
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో విద్యార్థులో కనీస అభ్యాసన సాంప్రదాలను పెంచినందుకు ప్రభుత్వం తొలి మెట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండలం విద్యా ధికారి అధికారి ఎంఈఓ నాగేశ్వరరావు అన్నారు. మంగ ళవారం నసరులాబాద్ ఉన్నత పాఠశాలలో ఆధ్వ ర్యంలో ఏర్పాట్లు. చేసిన తొలిమెట్టు టిఎల్ఎం. మేళ కార్యక్రమానికి ఎంపీపీ విట్టల్ ఎండిఓ సుబ్రహ్మణ్యం ఎంఈఓ నాగే శ్వరరావు కలిసి ప్రారంభించారు .అనంతరం మండలంలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు తయారుచేసిన టి ఎల్ ఎం సామాగ్రిని పరిశీలించారు. మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు బహుమతులు అందజేశారు. విద్యా సంవత్సరం చివరి వరకు భాష పరిజ్ఞానం రాయడం చదవడంలో పాటు గణిత టిఎల్ఎం మేళలు నిర్వహిస్తున్నాము. నిర్వ హిస్తున్నామన్నారు. ఇందులో మంచి ప్రతిభ కనుపరిచే పాఠ శాలను మండల స్థాయి నుంచి జిల్లా రాష్ట్రస్థాయిలను ఎంఎ క చేయిస్తున్నట్టు .తెలిపారు. ఉపాధ్యాయులందరూ .టి ఎల్ ఎం సామాగ్రిని ఎంతో బాగా తయారు చేశారు . అభి నంది ంచారు. ఎంపీపీ విట్టల్ మాట్లాడుతూ .విద్యార్థులకు ఎంతో గాను ఉపయోగపడేలా. టి ఎల్ ఎం మేళ ఏర్పాటు చేయడం



సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విట్టల్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ జిల్లా కో ఆప్షన్ నెంబర్ మజీద్ అంకుల్ క్యాంప్ సర్పంచ్ రాము ప్రతాప్ సింగ్ మైసా గౌడ్ ఎమ్మార్వో బావయ్య ఎఫ్ ఎల్ ఎన్ మోడల్ అధికారి రమణ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఎంఈఓ నాగేశ్వరరావు కాంప్లెక్స్ హెచ్ఎం రేఖ చందర్ పి ఆర్ టి యు మండల అధ్యక్షులు హనుమాన్లు ప్రధాన కార్యదర్శి భూషణ్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సభాపతి



**బాన్సువాడ జనవరి 3 ప్రభాతవార్త**
మల్యాల మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి .పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు. స్పీకర్ పోచారం వెంట ఉన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపా ధ్యక్షులు బి వినోద్ కుమార్, చొప్పదండి జగిత్యాల శాసనసభ్యులు సంకే రవిశంకర్ , డా. సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి, జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్, ఆలయ పూజారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## మేళాలతో మంచి సత్సంబంధాలు ఏర్పడతాయి

**ఎడపల్లి, ప్రభాతవార్త**
టిఎల్ఎం మేళాతో ఉపాధ్యాయుడికి విద్యార్థికి మధ్య మంచి సత్సంబంధాలు ఏర్పడతాయని ఎంపిపి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన టిఎల్ఎం మేళా ఆమే పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. మండలంలోని సుమారు 28 పాఠశాల నుంచి ప్రకృతి, పౌష్టికాహారము, సేంద్రియ పంటల సాగు, ఖనిజ లవణాల పనితీరు ఇలా అనేక రకాల విష యాలపై సులువైన పద్ధతిలో విద్యార్థి చూసి నేర్చుకోని తయారుచేసిన పరికరాల ప్రదర్శన ఆకట్టుకుందని కుందన్నారు. మారుతున్న కాలాన్ని బట్టి ప్రయో గాత్మకంగా విద్యా విధానం అమలు తీరు విద్యా బోధనలో



ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత, ఎంఈఓ రామారావు, గ్రామ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్ ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ, ఉపాధ్యాయులు ,పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి



**ఎడపల్లి, ప్రభాతవార్త**
ఎడపల్లి మండల కేంద్రంలోనీ తనకాలన్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఆధునిక భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయుని తొలి సంఘ సంస్కరిణి సావిత్రిబాయి. 1000 మైళ్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే ప్రారం భం అవుతుంది. ఆ తొలి అడుగు వేయడానికి భయపడకండి అంటూ భారతదేశంలో తరతరాలుగా సామాజికంగా, విద్యా విషయంగా, ఆర్థికంగా, రాజకీయంగా అణచివేతకు గురైన బీసీ, ఎస్సీ మహిళల్లో ధైర్యం నింపి వారి జీవితాల్లో విద్యార్థి పని వెలి గించి నాటి అసమాన మనువాద సాంప్రదాయానికి వ్యతిరేకంగా ఎదిరి ఇది నా దిశాలి సావిత్రిబాయి పూలే. 1896 97లో ప్లేగు ప్రబలి మహారాష్ట్ర జన జీవనాన్ని అతలాకుతలం చేసింది. ప్లేగు వ్యాధి సోకిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించింది చివరకు ప్లేగు వ్యాధి సోకి 1897లో మార్చి 10న మరణించింది. ఈ రోజుల్లో మహిళలు చదువుకొని అన్ని రంగాల్లో ముందుకు తమ ప్రతిభను చాటుకుంటున్నారంటే దాన్ని వెనకాల సావిత్రి బాయి త్యాగం, కృషి ఎంతగానో ఉంది. అందుకే ఆమె మహి ళలకు చదువులు నేర్పిన చదువుల తల్లిగా చరిత్రలో నిలిచి పోయింది. ఆమె మహిళల చదువుల కోసం చేసిన కృషిని, త్యా గాన్ని ప్రజలు ఏనాటికి మరువకూడదు. అని స్కూల్ సిబ్బంది సావిత్రిబాయి పూలేను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయుడు సుశీల్ కుమార్, మరియు వారి సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపాలి



**సిరికొండ,ప్రభాతవార్త 03**
మండలంలోని గడ్కోల్ గ్రామంలో మంగళవారం రోజు రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి నర్సింగ్ దాస్ మాట్లాడుతూ.... ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తే ఒక ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఒక ఎకరానికి 50 మొక్కలు అవసరం అవుతాయని,ఒక్కు మొక్క పూర్తి ధర 193 రూపాయలు కాగా అందులో 173 రూపాయలు సబ్సిడీ పోను మిగతా 20 రూపాయలు రైతు డిడి రూపంలో చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకున్న రైతులు తమ యొక్క పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ.... ఈ యాసంగిలో రైతులు వరికి బదులుగా ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ గంగాధర్, ఏఈవో శివాని , గ్రామ సర్పంచ్ దేవగౌడ్ , గ్రామ ఎంపీటీసీ గంగారాం మరియు గ్రామ రైతుబంధు అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ లక్ష్యంగా యువత పనిచేయాలి

**డొంకేశ్వర్ ప్రభాతవార్త**
డొంకేశ్వర్ మండలంలోని నికాల్పూర్ గ్రామంలో ఎమ్మెల్యే పియుసి చైర్మన్ నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి సూచనల మేరకు ఆర్మూర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన విభాగం జిల్లా నాయకులు పొద్దుటూరు అభిలాష్ రెడ్డి ఆధ్వర్యం బి ఆర్ ఎస్ యువజన విభాగం కార్యకర్తల సమావేశం నిర్వ హించడం జరిగింది ఈ సందర్భంగా అభిలాష్ రెడ్డి మాట్లా డుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు మరియు ఆరోగ్య సేవలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువజన విభాగం నాయకులు కార్యకర్తలు పనిచేయాలని జీవన్ రెడ్డి గెలిపించి మంత్రిగా చూడాలని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. లిమండల యువజన విభాగం అధ్యక్షులు ప్రశాంత్‌లి నికాల్పూర్ గ్రామం టిఆర్ఎస్



యువజన విభాగం అధ్యక్షుడిగా సాయి గారికి నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షులు ప్రశాంత్, గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు పురుషోత్తం, బద్దం సాయి రెడ్డి , మండల నాయకులు సాగర్, సురేష్ (జాదు), ప్రసాద్, దత్తాపూర్ ఉపసర్పంచ్ దిలీప్, తదితరు యువకులు పాల్గొన్నారు.

## దేవాలయంలో అన్నదానం

**మాక్లూర్ ప్రభాతవార్త**
మాక్లూర్ మండలం గంగరమంద గ్రామంలో హనుమాన్ దేవాలయంలో సప్త గత వారం రోజుల నుంచి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న హనుమాన్ కీ సింధూరం పూసి పువ్వులతో అలంకరించి వారం రోజులపాటు యజ్ఞం కలుస్తూ, భజన కార్యక్రమాలు చేసి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈరోజు చివరి రోజు సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గోపాల కల్వ శోభాయాత్ర నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, భజన భక్తులు,గ్రామ ప్రజలు, పెద్దలు,యువకులు,మహిళలు, పిల్లలు, పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

**మద్నూర్ ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రము లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారము రోజునా మున్నూ రు కాపు సంగం అధ్వర్యంలో సావిత్రీ బాయి జ్యోతి రావు పులే జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ రిపోర్టర్ రచయిత దుర్గా ప్రసాద్ హాజర య్యారు ఆయన సావిత్రీ బాయి పులే గురించీ క్లుప్తంగ వివరించి చెప్పారు ఆ మహిళ చేసినా సేవలు మర్చిపోలేనివని ఆ మహిళను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగు జాడల్లో నడవాలని తెలిపారు.




మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ బండివార్ విజయ్ ఆధ్వర్యంలో మహిళా ఉపా ధ్యాయినులకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురేష్, ఎంపిటిసి లు సంగీత కుశాల్, అనాష బాయి శివాజీ, సాయిలు, ఉప సర్పంచ్ విఠల్, మహిళా ఉపా ధ్యాయురాల్లు ఉపాధ్యాయులు, విద్యా ర్థిని విద్యార్థులు, మున్నూరు కాపు కుల బంధువులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లను పునఃప్రారంభించాలి



**బోధన్,జనవరి ప్రభాతవార్త :**
బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి మండల కేంద్రంలో, పట్టణంలోని శక్కర్ నగర్ లో ఎత్తేసిన రైల్వేస్టేషన్లను పునః ప్రారంభించాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ మంగళవారం బోధన్ రైల్వే స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గంగాధర్ మాట్లాడుతూ 2019 సం.లో రైల్వే స్టేషన్ ల మరమ్మతు పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపి, నేటివరకు జాడ లేకుండా పోయారని ఎద్దేవాచేశారు. జిల్లా ఎంపీ అరవింద్ చొరవ తీసుకుని రైల్వే స్టేషన్లను పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టి, ఎడపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. స్టేషన్లను ఎత్తేయడంతో రైలులో ప్రయాణించే వారికి ఇబ్బంది అవుతుందని అన్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు ప్రయాణికుల అవసరాలను గుర్తించి వెంటనే ఎడపల్లి, శక్కర్ నగర్ రైల్వే స్టేషన్లను ప్రారంభించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఎంపీ అరవింద్ ఈ రెండు రైల్వే స్టేషన్ లకు బడ్జెట్ కేటాయించి, ప్రజలకు రెండు స్టేషన్లను అందుబాటులోకి తీసుకొస్తారని ఆశిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ డివిజన్ కార్యదర్శి షేక్ నసీర్, డివిజన్ నాయకులు శ్రీపతి మల్లేష్, సుదర్శన్, హనుమాండ్లు, సిద్ధ పోశెట్టి, సుల్తాన్ సాయిలు, రంజల్ చిన్న పోశెట్టి, జె గంగాధర్ పాల్గొన్నారు.

# మినుము పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు





**మద్నూర్ ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున పరిసర గ్రామాల్లో సాగు చేస్తున్న మినుము పంటలను మండల వ్యవసాయ అధికారి రాజు పరిశీలించడం జరిగింది. మినుము పంట ప్రస్తుతం పుత మరియు కాత దశలో ఉందని, కానీ చాలా చోట్ల పచ్చ పురుగు ఆశించినట్లు గమనించడం జరిగిందని, దీని నివారణకు రైతులు ముందుగా వేప కషాయం 5 ఎం ఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. లేదా నోవాలూరన్ 1ఎం ఎల్ , డైక్లోరోవాస్ 1ఎంల్ మందుని లీటర్ నీటిలో కలిపి పిచకారీ చేసుకోవాలి. అలాగే పురుగు ఉద్రిక్తి అధికంగా ఉన్నట్లైతే స్పైనోసాడ్ 0.3ఎంల్ , లేదా ఇమామెక్టిన్ బెంజోట్ 0.4గ్రాము,లేదా క్లోరాంట్రి నిప్రోల్ 0.4ఎంల్ మందుని లీటర్ నీటిలో కలిపి 10రోజులో మందులను మార్చి పిచికారి చేసుకోవాలి. అలాగే విషపు ఎరలను చేసుకొని చల్లుకుంటే కూడా పురుగు ఉద్రిక్తతను తగ్గించుకోవచ్చు. మినుము పంటలో బూడిద తెగులు ఉన్నట్లైతే నీటిలో కరిగే గంధకం 3గ్రాము,లేదా హెక్సాకొనజోల్ 2ఎంల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీ లేఖ, నాందేవ్, ,రైతులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలో మంగళవారం సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య నూతన సంవత్సర 2023 క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచశీల కళాశాలకు చెందిన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఉప్పరి సాయిలు, నర్మాల రామచంద్రం, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, కళాశాల యజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధి రామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న దేవాదాయ సహాయ కమిషనర్



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయాన్ని మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన సహాయ కమిషనర్ సుప్రియ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ సహాయ కమిషనర్ కు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలభైరవ స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి బుర్ల ప్రభు, అర్చకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**బోధన్ రూరల్, ప్రభాతవార్త :**
బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుద్దె సావిత్రి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్దె సావిత్రి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా, సమాజాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి అని తెలిపారు. తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. 11 కుల వ్యవస్థకు, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా పూలే దంపతులు కృషి చేశారని పేర్కొన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిన విషయం గుర్తు చేశారు. ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని అన్నారు. పీడిత ప్రజల, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు కో ఆర్డినేటర్ బుద్ధె రాజేశ్వర్, ఎంపీడీవో మధుకర్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ చంద్రకాంత్ శర్మ, పంచాయతీరాజ్ ఏఈ సాయిలు, బీఆర్ఎస్ నాయకులు శ్యాంరావు, చిన్న మావంది సాయులు, కార్యాలయ సిబ్బంది, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గంగా సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 3**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ గంగా సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు గంగాసాయి ఫౌండేషన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణంలో శ్రీ గంగా సాయి ఫౌండేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, జనరల్, ఇలా అన్ని వర్గాల వారికి టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్, మెహందీ, కంప్యూటర్ తదితర వాటిపై ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత శిక్షణ, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ యొక్క శిక్షణ 30 రోజులు నిర్వహిస్తామని, శిక్షణ తర్వాత వారికి ప్లేస్మెంట్ చూపిస్తూ ప్రభుత్వం గుర్తించబడిన సంస్థతో సర్టిఫికెట్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి ఆసక్తి కలవారు ఈ శిక్షణలో పాల్గొనవచ్చు. ఈ ఉచిత శిక్షణ ప్రతినెల నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్. 8500691112, 8464061219. అని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వివిధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

- సావిత్రిబాయి పూలే స్పూర్తితో సమ సమాజాన్ని నిర్మిద్దాం
- రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్



**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 3**
భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించరు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విట్టల్ మాట్లాడుతూ సమాజంలో మహిళ విముక్తి విద్యతోనే ముడిపడి ఉందని గ్రహించి అసమానతలను రూపుమాపాలని కులం మతం భేదం లేకుండా అందరికీ విద్యను అందించాలని అగ్రకుల ఆధిపత్యం దాడులు చేసిన వెనకడుగు వేయకుండా మహిళ అభ్యుదయకోసం కృషి చేసిన మహనీయురాలు సావిత్రి పూలే అన్నారు.మహిళల హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన న్యాయశాఖ మంత్రికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామికంగా, రాజకీయంగా ఎదిగే విధంగా నేటి సమాజం ప్రోత్సహించాలన్నారు.ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతిని ప్రకటించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కిష్టయ్య గారు అధ్యాపకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ లాంటి మహనీయులు కృషి ఫలితంగా దేశంలో అందరికీ విద్యను అందుతుంది అని మహనీయుల ఆలోచన విధానాన్ని కొనసాగించాలని అన్నారు. మహిళలు మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. మహిళలపై దాడులు అరికట్టాలని వారి యొక్క జీవిత చరిత్రలను చదివి సమాజానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శి ప్రసన్నకుమార్,బులెట్ ప్రభకర్, యశ్వంత్ కళాశాల అధ్యాపకులు శంకర్, చంద్రకాంత్, రాజ్ కుమార్, రామస్వామి, మహిళా అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**బీసీ విద్యార్థి సంఘం, టీజేఎస్‌ల ఆధ్వర్యంలో..**
బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్‌ల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 192వ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు,లక్ష్మణ్ లు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య సావిత్రి అని కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె,తన భర్తతో



కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది.సమాజంలోని కులతత్వం,పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు.కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె అడుగుజాడలో అందరూ నడవాలని ఆమె ఆశయాలను సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, తెలంగాణ జనసమితి జిల్లా కన్వీనర్ కుంబాల లక్ష్మణ్ యాదవ్,జిల్లా నాయకులు పూల్ సింగ్,జీవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**సావిత్రిబాయి పూలే జయంతిని కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి**
భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యయరాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్బంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ దగ్గర సావిత్రిబాయి పూలే మరియు జ్యోతిరావు పూలే విగ్రహాలకు బి డి ఎస్ ఎఫ్, కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలతో నివాళులర్పించడం జరిగిందని అన్నారు.

**బిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..**
సావిత్రిబాయి పూలే జయంతినీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు నిర్వహించాలని కామారెడ్డి బిడిఎస్ఎఫ్ బహుజన డెమోక్రసీ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దుబ్బాక నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సమాజంలో మహిళ విముక్తి విద్యతోనే ముడిపడి ఉందని గ్రహించి అనేక దాడులు అవమానాలు ఎదుర్కొంటూ వారికి విద్య నేర్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలేనని వారు కొనియాడారు. ఆనాడు ఆమె మహిళలకు విద్య నేర్పించడం మూలంగానే నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మహిళ విద్యకోసం జీవితాన్ని త్యాగం చేసిన సావిత్రిబాయిని నేటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తిత్వం చేసారు. తక్షణమే ఆమె జయంతిని కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మ సురేష్ జిల్లా నాయకులు వంశీ , రాకేష్, సంతోష్, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.




**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**
బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192. వ. జయంతి. నేడు తేదీ.03.01.2023. మంగళవారం రోజున కామారెడ్డి మున్సిపల్ వద్దనున్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలతో వేసి ఘనంగా జరుపుకున్నాము . కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగింది జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత మాట్లాడుతూ చదువుల తల్లి సామాజిక విప్లవ మాతృమూర్తి అణగారిన జీవితాల్లో అక్షరధారి చూపించిన సమాజంలో మహిళల విద్య కోసం మిన్నజాతుల అభివృద్ధి కోసం మూఢ నమ్మకాలను రూపుమాపడాని కై అలుపెరుగని పోరాటాలు మహిళల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు ప్రముఖ సంఘ సేవకులు క్రాంతి జ్యోతి శ్రీమతి సావిత్రిబాయి పూలే అణగారిన బ్రతుకుల్లో అక్షర జ్యోతిని వెలిగించిన మాతృమూర్తిగారి.192. వ. జయంతి సందర్భంగా అక్షర జోహార్లు అని అన్నారు ఇటి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత జిల్లా మహిళా అధ్యక్షురాలు మేదరి లక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సి యెచ్. రాజయ్య. రజక మారోజు మోహనా చారి, జిల్లా ముఖ్య సలహాదారులు పల్ల విజయ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు జొన్నల రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి వడ్ల సురేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కమ్మరి సత్యం, సుందరం, జిల్లా యూత్ సహాయ కార్యదర్శి మామిండ్ల దేవేందర్ , అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సాంగి రాజ లింగం తదితర బీసీ ఎంప్లాయ్ యూనియన్ ప్రతినిధులు, బీసీ పాల్గొన్నారు.



## జాతీయ రహదారికి ఇరువైపులా పచ్చదనం పెంపొందించాలి

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నిజామాబాద్, జనవరి 03, ప్రభాతవార్త :**
జిల్లా మీదుగా వెళ్తున్న 44 వ నెంబర్ జాతీయ రహదారికి ఇరువైపులా పచ్చదనం పెంపొందించేలా పక్కా ప్రణాళికతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా సరిహద్దు ప్రాంతమైన చంద్రాయన్పల్లి నుండి డిచ్‌పల్లి వరకు హైవేకు ఆనుకుని నాటిన మొక్కలను, వాటి నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. అక్కడక్కడా లోపాలను గమనించిన కలెక్టర్, తక్షణమే వాటిని సవరి ంచాలని అధికారులకు సూచించారు. రహదారి పొడుగునా ఎక్కడ కూడా ఖాళీ స్థలం కనిపించకుండా విరివిగా మొక్కలు నాటాలని, రోడ్డుకు రెండు వైపులా పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం కని పించాలన్నారు. ట్రీగార్డులు, కర్రలను సరి చేసుకుంటూ, దెబ్బతిన్న మొక్కల స్థానంలో కొత్తగా ఎతైనా మొక్కలు వెంటనే నాటించాలని ఆదే శించారు. మొక్కల చుట్టూ సాసరింగ్ చేస్తూ, పిచ్చి మొక్కలు ఉంటే వాటిని తొలగించాలని అన్నారు. అటవీ శాఖ, ఉపాధి హామీ, పంచా యతీరాజ్, మండల పరిషత్ తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ 44 వ నెంబర్ జాతీయ రహదారికి ఇరువైపులా పరిస్థితిని



చక్కదిద్దాలని సూచించారు. వచ్చే శనివారం నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు పూర్తి చేయించాలని గడువు విధించారు. రోడ్డు మధ్యన మీడియన్ ప్రదేశంలో అందమైన పూల మొక్కలతో ఆకట్టుకునే రీతిలో పచ్చదనం సంతరించుకునేలా పనులు జరిపించాలని జాతీయ రహదారుల సంస్థ అధికారి గౌరీ నాయుడును ఆదేశించారు. ఈ పనుల కోసం అవసరమైతే ఉపాధి హామీ కూలీలను సమకూర్చడంతో పాటు ఇతరత్రా సహకారాన్ని కూడా జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని, పనులు మాత్రం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట అటవీ శాఖ అధికారులు రాంకిషన్, హిమచందన. ఏపీవో రాము ఉన్నారు.

## బోధన్‌లో మండల స్థాయి టీఎల్ఎం మేళా

**బోధన్ ,జనవరి ప్రభాతవార్త :**
పట్టణంలోని ప్రభుత్వ జేసీ పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమం మండల స్థాయిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో రాజేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పాఠ్యాంశాల పట్ల విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేందుకు టి ఎల్ ఎం మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. ఖర్చులు లేకుండా, అతి తక్కువ ఖర్చులతో ఎక్కువ మందికి ఉపయోగపడేలా వీటిని తయారు చేశారని, విద్యార్థిని విద్యార్థులు పాఠ్యాంశాలు చక్కగా తీయడం ద్వారా అర్థం చేసుకొని నిజ జీవితంలో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి మేళాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి మాట్లాడుతూ ఇలాంటి బోధనోపకారాలు విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగ్ నాథ్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, నోడల్ అధికారి నాగయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సిఆర్పిలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు యువత ముందుకు నడవాలి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, ఆర్మూర్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సివిఆర్ జూనియర్ కళాశాల లో సావిత్రి బాయి పూలే 192 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సిద్ధాల నాగరాజు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా తొలి పంతులమ్మ సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకొని అనేకమంది నేటి తరం మహిళలు ముందుకు నడుస్తున్నారని ఆమె స్త్రీ వివక్ష ల పైన పోరాటం చేసి మహిళల హక్కుల కోసం నినదించి వారికి అండగా నిలిచిందని వారు అన్నారు. ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి బాలికలకు విద్య నేర్పిన మొదటి మహిళా గురువు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అన్నారు నేటికి దేశంలో మహిళ లు విద్యకు సామాజిక గౌరవాలకు దూరంగా ఉన్నారని అన్నారు సంప్రదాయాల పేరుతోని కట్టుబాట్లతోని మహిళలని సమాజానికి దూరంగా ఉంచుతున్నారని అన్నారు సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో విద్యా సామాజిక హక్కుల పోరాటం కొనసాగించాలని వారు అన్నారు ఆమె జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది అని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒకరు ముందుకు నడవాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు జవహర్ సింగ్, అరవింద్ ,సివిఆర్ స్టూడెంట్ పాల్గొన్నారు.



# గంజాయిపై ఉక్కుపాదం మోపాలి

◆నిందితులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు
◆పిడి యాక్టు కేసులు నమోదు చేయాలి
◆పచ్చని జీవితాలు విచ్ఛిన్నం చేస్తున్న మహమ్మారి భరతం పట్టాలి
◆జిల్లా పోలీసు అధికారులతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
◆ఆదిలాబాద్‌లోని గ్రామాల్లో గంజాయి సాగు అవుతుందని మంత్రి దృష్టికి తెచ్చిన అధికారులు
◆వెంటనే అదిలాబాద్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడిన మంత్రి



**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**

వేల్పూర్ మండలంలోని మంత్రి ప్రశాంత్ రెడ్డి కార్యాలయంలో మంగళవారం నాడు పచ్చని జీవితాలను విచ్ఛిన్నం చేస్తూ ఆరోగ్యకర సమాజాన్ని పాడు చేస్తున్న గంజాయి మహమ్మారిని అంతమొందించాలని నిజామాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అదేశించారు.నిజామాబాద్ సి.పి నాగరాజు,కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పలువురు పోలీసు అధికారులు మంత్రిని వేల్పూర్ క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల కొద్ది రోజులుగా తరచూ మంత్రి దృష్టికి వస్తున్న గంజాయి మహమ్మారి వినియోగంపై పోలీసు అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రాణాంతకంగా మారుతున్న గంజాయి అసలు ఎక్కడి నుండి సప్లయ్ అవుతుంది?ఎక్కడికి సప్లయ్ అవుతుంది ?దాన్ని సరఫరా చేసే ముఠా ఎవరు? మహమ్మారి భారిన పడిన వాళ్ళు ఎవరు? అంతమొందించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై మంత్రి కూలంకషంగా పోలీస్ అధికారులతో చర్చించారు. యువత భవిష్యత్తు నాశనం చేస్తూ సమాజానికి ప్రమాదకరంగా మారిన గంజాయికి అడ్డుకట్ట వేయాలని,ఉక్కుపాదంతో అనిచివేయలాని పోలీసు అధికారులకు సూచించారు. గంజాయి సాగు,దాన్ని సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పిడి యాక్టు కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. నిందితులు ఎంతటి వారైనా ఉపెక్షించేది లేదని,పచ్చని జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్న మహమ్మారి భరతం పట్టాలని మంత్రి పోలీసు అధికారులకు స్పష్టం చేశారు. అదే సమయంలో నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్‌తో మంత్రి ఫోన్లో మాట్లాడి జిల్లా పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకొని గంజాయి నిర్మూలనకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. అట్లాగే బాల్కొండ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలకు గంజాయి సప్లై అవుతుందని తన దృష్టికి వచ్చిందని ఎక్కడి నుండి వస్తుందని మంత్రి పోలీసు అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరెడుకొండ మండలం లింగట్ల, బోర్గాం గ్రామాల నుంచి సరఫరా అవుతుందని,నిఘా పెంచామని మంత్రికి పోలీసు అధికారులు వివరించారు. వెంటనే అదిలాబాద్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ తో మంత్రి ఫోన్లో మాట్లాడారు.ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సాగు కాకుండా సరఫరా కాకుండా చూడాలని సరఫరా చేస్తున్న వ్యక్తులను గుర్తించి బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని అదేశించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో మత్తు పదార్థాల నిర్మూలన కోసం కఠిన చర్యలు చేపట్టారని ఈ సంధర్బంగా గుర్తు చేశారు..అదే విధంగా గంజాయి సాగు చేసే వారికి రైతు బంధు కట్ చేస్తామని,పైగా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరికలు తెలియజేయాలని అన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**రెంజల్ ప్రభాతవార్త జనవరి 3 :**

సంఘసంస్కర్త రచయిత్రి భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 198వ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ శ్యామల పూలమాలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మీ గారి భూమయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు పండ్ల పంపిణీ చేపట్టారు.సావిత్రిబాయి పూలే దంపతులు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారన్నారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి, తన భర్తతో కలిసి 1948 జనవరి 1న పూణే లో మొట్టమొదటి గా బాలికల పాఠశాలను ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఉపాధ్యాయురాలు, ఎమ్మెస్పి ,ఎమ్మార్పీఎస్ రెంజల్ మండల నాయకులు పోశెట్టి, శ్రీకాంత్, నరేష్,



సురేష్, బలనంద్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా ప్రమాణంలో పెంపొందించాలి

**రెంజల్ ప్రభాతవార్త జనవరి 3 :**

పాఠశాలలోని విద్యార్థులకు విద్యా ప్రమాణంలో మరింత పెంపొందించడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఎంపీపీ లోలపు రజిని, జెడ్పిటిసి మేక విజయా లు అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని సాటపూర్ ఉర్దూ మీడి పాఠశాలలో టి ఎల్ ఎం మండల స్థాయి మేళాను నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు సబ్జెక్టులపై విద్యా ప్రమాణాలతో కూడినటువంటి వాటితో విద్యాబోధన ఉపాధ్యాయులు ప్రదర్శన చేపట్టారు. తెలుగు, గణితం, సైన్స్ ,సోషల్ ఇతర వాటిపై ఉపాధ్యాయులు ప్రదర్శన చేసి విద్యార్థులకు విద్య బోధనను మార్పు తేచ్చేందుకై ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. నాలుగు సబ్జెక్టులలో నలుగురిని ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, సర్పంచ్ లు ఎకార్ పాషా ,రమేష్ కుమార్, సాయిలు, మధురాబాయి, శ్రీదేవి, ఎంపిటిసి హైమద్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటలక్ష్మి, ఆంజనేయులు, వెంకటలక్ష్మి, నాయకులు రాఘవేందర్, కిష్టయ్య ,వసంత్



,పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయ రెడ్డి పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు రాజేందర్ సింగ్, తాహెర్, శ్రీనివాస్, లింగన్న, గోవర్ధన్, మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ




**రెంజల్ ప్రభాతవార్త జనవరి 3 :**

రెంజల్ మండల పి ఆర్ టి యు క్యాలెండర్ పత్రాలను ఎంపీపీ లోలపు రజనీ, జెడ్పిటిసి మేక విజయ లు ఆవిష్కరణ చేపట్టారు. మంగళవారం రెంజల్ మండలంలోని పిఆర్టియు మండల అధ్యక్ష ,కార్యదర్శుల సోమలింగం గౌడ్, సాయ రెడ్డిల ఆధ్వర్యంలో చేపట్టినటువంటి 2023 సంవత్సరానికి చెందిన కాలమానాన్ని పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పిఆర్టియు ఎన్నో సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల అబివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీవో గౌస్ ఉద్దీన్ ,మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, సర్పంచ్ ఏకార్ పాషా, ప్రధా నోపాధ్యాయులు కట్ట శ్రీనివాస్, వెంకటలక్ష్మి ,ఆంజనేయులు ,వెంకటలక్ష్మి, పిఆర్టియు రాష్ట్ర నాయకులు రాజేందర్ సింగ్, తాహెర్, గోవర్ధన్, శ్రీనివాస్, పిఆర్టియు నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# మండల వైద్యాధికారిగా వినయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**రెంజల్ ప్రభాతవార్త జనవరి 3 :**

రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ వినయ్ కుమార్ బాధ్యతలను స్వీకరించారు. మంగళవారం ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా బాధ్యతలను తీసుకొని, ప్రజలకు, వైద్య సిబ్బందితో కలిసి పనిచేస్తూ ప్రజల ఆరోగ్యా సంరక్షణకు కృషి చేస్తానన్నారు. ఆస్పత్రిలో జూనియర్ మెడికల్ ఆఫీసర్ సహిస్తా ఫిర్దోస్ కూడా బాధితులను స్వీకరించారు. బాధితులు స్వీకరణ చేసిన సందర్భంగా ఆరోగ్య విస్తీర్ణ అధికారులు రవీందర్ శ్రావణ్ లు స్వాగతం పలికి ,వారికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్లు రాణి, మలిందా, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తపస్ కాలమానం పోస్టర్ల ఆవిష్కరణ

**రెంజల్ ప్రభాతవార్త జనవరి 3 :**

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎంతో కృషి చేస్తుందని జెడ్పిటిసి మేక విజయ, ఎంపీపీ లోలపు రజిని లు అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో తపస్ కలమన పత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు పడుతున్నటువంటి సమస్యలను పరిష్కరించేందుకు తపాస్ ఉపాధ్యాయ సంఘం ఎంతో కృషి చేయడం జరుగుతుందని మండల అధ్యక్షులు బ్రహ్మం అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తపాస్ మండల కార్యదర్శి అరుణ్ కుమార్, నాయకులు కృష్ణమూర్తి, గంగాధర్, ఎంపీడీవో శంకర్ ,మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, సర్పంచులు ఎకార్ పాషా, రమేష్ కుమార్ ,సాయిలు, మధురాబాయి, శ్రీదేవి, నాయకులు ,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వంటావార్పు



**బోధన్,జనవరి ప్రభాతవార్త :**

బోధన్ కేంద్రంగా నూతన జిల్లా ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల న్యాయస్థాన సముదాయాల భవనం ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు నేటికి పదహారవ రోజుకు చేరుకున్నాయి. ఉద్యమం ఉధృతం చేసే క్రమంలో నేడు వంటావార్పు కార్యక్రమం చేపట్టడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బోధన్ ను నూతన జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు చేపట్టిన దీక్షలకు కాంగ్రెస్ నాయకులు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి, రాజేశ్వర్ పటేల్, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గంగులు, సిపిఎం నాయకులు షేక్ బాబు, టిడిపి నాయకులు కృష్ణా రెడ్డి, ఇఫ్టూ ప్రతినిధులు వరదయ్య, నజీర్, లక్ష్మణ్ గౌడ్, కమ్మ సంఘం ప్రతినిధులు శివన్నారాయణ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై రంజిత్ రెడ్డి



**నస్రుల్లాబాద్ జనవరి 3 (ప్రభాతవార్త)**

ఆంగ్ల నూతన సంవత్సరం2023 ప్రారంభం సందర్భంగా. మంగళవారం నాడు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి నస్రుల్లాబాద్ ఎస్సై రంజిత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నిర్మల మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన

**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 3**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్మల మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు మహిళ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఫౌండేషన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22 ఆదివారం జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలో గల సందీపనీ డిగ్రీ కళాశాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలకు, పరీక్షలు మామోగ్రామ్, పాప్ స్మెర్, మధుమేహం, రక్త పోటు తదితర పరీక్షలు మార్కెట్లో 5వేలకు చేయగా తమ ఆధ్వర్యంలో 400 రూపాయల కు మాత్రమే చేయబడుతుందని వారు ప్రకటనలో పేర్కొన్నారు. నిర్మల మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో క్యాన్సర్ పై మహిళల అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించారు.

# ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జీవన్ రెడ్డి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:**

నిజామాబాద్ ఎమ్మెల్సీ, సీఎం తనయ కల్వకుంట్ల కవిత కు మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ ఆశన్న గారి జీవన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ లో ఎమ్మెల్సీ కవితను జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా తొలి పంతులమ్మ సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకొని అనేకమంది నేటి తరం మహిళలు ముందుకు నడుస్తున్నారని ఆమె స్త్రీ వివక్ష ల పైన పోరాటం చేసి మహిళల హక్కుల కోసం నినదించి వారికి అండగా నిలిచిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాలికలకు విద్య నేర్పిన మొదటి మహిళా గురువు అని కొనియాడారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆమె జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం



నెలకొంది అని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒకరు ముందుకు నడవాలి అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పియుసి చైర్మన్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి తెలియజేశారు.

# మండల స్థాయి బోధనాభ్యాస సామగ్రి మేళా

**కోటగిరి ప్రభాతవార్త**

కోటగిరి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల లెవల్ (టి.యల్.ఎమ్) ఎఫ్.ఎల్.ఎన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దాదాపు యాబై మంది పైగా ఉపాధ్యాయులు పాల్గొని వారి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శించారు . అక్కడ నిర్వహించిన సభలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సావిత్రి భాయి పులే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కల్చరల్ ప్రోగ్రం నిర్వహించారు. ఇందులో యు పి యస్ హంగర్గా (ఎం)విద్యార్థులు డ్యాన్స్ పర్ఫామెన్స్ మరియు ప్రయివేట్ స్కూల్ గవర్నమెంట్ స్కూల్ మధ్య వత్యసం పై చేసిన స్కిట్ అందరినీ ఆకట్టుకుంది. వారిని అందరు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో పాఠశాలలు ఇలాంటి వసతులు లేవని,నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయా పాఠశాలలు అభివృద్ధి కోసం మండల స్థాయిలో నిధులు కేటాయిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థి విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధన బోధించుటకు ఇలాంటి కార్యక్రమాలు మండల స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎక్స్పరిమెంట్ విధానం చెప్పడం వల్ల విద్యార్థులకు జీవితాంతం గుర్తుండి పోతుంది అని ఈ యొక్క ప్రదర్శనలో పది మంది ఉపధ్యాయులు జిల్లా స్థాయి ఎంపికయ్యారని తెలిపారు. ఈకార్యక్రమన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు అభినందించి వారికి శాలువాతో సన్మానించి మేమొంటోస్ అందచేసారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ నాగ్నసత్, సెక్టోరియల్ ఆపిసర్ నర్రా రామారావ్, నోడల్ ఆఫీసర్ గలప్పా, స్థానిక సర్పంచ్ పత్త లక్ష్మణ్, ఎం పి పి వల్లేపల్లి సునీత శ్రీనివాస్ రావు, వైస్ ఎం పీ పి గంగాధర్ పాటిల్, ఏయంసి చైర్మెన్ అబ్దుల్ హమీద్,కిడ్స్ సొసైటీ సభ్యులు పీ అర్ టీ యు సభ్యులు సుధం వెంకటేశం, కృష్ణ మోహన్, ఉదయ్ భాస్కర్, షానంసాయిలు, ప్రధాన ఉపాద్యాయులు, ఉపాద్యాయులు, పాల్గొన్నారు.

# 5న ఓటర్ల తుది జాబితాను విడుదల చేస్తాం

**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 3**

జనవరి 5న ఓటర్ల తుది జాబితా ను విడుదల చేస్తామని ఎన్నికల అబ్జర్వర్ మహేష్ దత్ ఎక్కా అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో జిల్లా ఎన్నికల అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు.1 నుంచి 8 ఫార్మాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలో 83.19 శాతం ఓటర్లది ఆధార అనుసంధానం చేశారని పేర్కొన్నారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 790 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. యువతి, యువకులు ఎక్కువ మంది కొత్త ఓటర్లుగా నమోదు చేయించుకున్నారన్నారు. అంతకుముందు ఎన్నికల అబ్జర్వర్ మహేష్ దత్త ఎక్కా కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డీవోలు శ్రీనివాస్ రెడ్డి, శీను, ఎన్నికల సూపరిండెంట్ సాయి భుజంగరావు, తహసిల్దార్ ప్రేమ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# ఏకచక్రేశ్వర శివమందిరం హుండీ లెక్కింపు

**బోధన్,జనవరి ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిరంలో మంగళవారం నిజామాబాద్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖా పర్యవేక్షకురాలు కమల బాయి, ఆలయ చైర్మన్ బీర్కూర్ బుజ్జి, కార్యనిర్వహణాధికారి రవీందర్ గుప్తా ల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టడం జరిగింది. ఒక లక్ష ముప్పై మూడు వేల ఆరు వందల డెబ్బై నాలుగు రూపాయలు హుండీ ద్వారా ఆదాయం సమకూరినట్లు చైర్మన్ బీర్కూర్ బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాములు, అర్చకులు మహేష్, సిబ్బంది చంద్రకళ, భక్తులు పాల్గొన్నారు.

# కల్కి భగవాన్ ఆలయంలో అన్నదానం

**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 3**

శ్రీ పరంజ్యోతి కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించరు. నేటి అన్నదాతలుగా తిరునహరి సురేష్ బాబు,రమాదేవి దంపతులు వారి కుమారులు వెంకట సాయి నేత్ర నికితలు అన్నదాతలుగా ముందుకు వచ్చారు.వారికి శ్రీ పరంజ్యోతి కల్కి మానవ సేవ సమితి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.గత మూడు సంవత్సరాల నుండి నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని, అన్నదానం చేయాలనుకునేవారు శ్రీ పరంజ్యోతి కల్కి ఆలయంలో సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్,ఎర్రం వినోద్,కొమిరిశెట్టి పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు




**బోధన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని నర్సాపూర్ శివారులో సోమవారం హత్యకు గురైన శక్కర్ నగర్ కు చెందిన చాట్ల శివకుమార్ (మృతుడు) కేసును పట్టణ పోలీసులు 24 గంటలలో చేదించారు. పట్టణ ఠాణాలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి శివ హత్య వివరాలు వెల్లడించారు. మృతుని తండ్రి చాట్ల గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న తరుణంలో చరవాణి, సిసి ఫుటేజ్ ల ఆధారంగా. ఏదైతే మృతుని తండ్రి చాట్ల గోపి అనుమానిత వ్యక్తుల మీద ఫిర్యాదు చేశారో, వారి చరవాణిల సిగ్నల్స్ ఆధారంగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్లు నేరం ఒప్పుకోవడం జరిగిందన్నారు. మృతుడు నిందితుల కుటుంబ సభ్యురాలైన మహిళతో సన్నిహితంగా ఉండడంతో, మృతున్ని, మహిళా కుటుంబ సభ్యులు మందలించిన, తన తీరు మార్చుకోకపోవడంతో పథకం ప్రకారంగా ఒకటో తారీకు అర్ధరాత్రి గొడ్డలితో తలపై దాడి చేయడంతో శివకుమార్ అపస్మార్క స్థితికి చేరుకోవడంతో, శివను పట్టణంలోని నర్సాపూర్ శివారులోని వెంచర్‌కు కారులో తీసుకెళ్లి హతమార్చినట్లు నిందితులు రాజే రంజిత్, పసికంటి అరుణ్, శివకుమార్, సునీల్, రాణిలు నేరం ఒప్పుకున్నట్లు ఎసిపి కిరణ్ కుమార్ వెల్లడించారు. నిందితులను, వారు వాడిన గొడ్డలిని విలేకరుల ఎదుట హాజరు పరిచి, రిమాండ్ కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా త్వరతగతిన కేసును చేధించిన పోలీస్ సిబ్బంది వర్ని ఏఎస్ఐ బాబురావు, కానిస్టేబుల్ శ్రీకాంత్, నరేందర్, గంగాధర్, జాకీర్ తదితరులకు రివార్డులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ ప్రేమ్ కుమార్, ఎస్సైలు నవీన్ గౌడ్, పీటర్, సిబ్బంది ఉన్నారు.